అధ్యాయం – 1

# బీమా పరిచయం

మనం ప్రతీ రోజు జీవితంలో అనేక అనుకోని ప్రమాదాలను (రిస్కు) ఎదుర్కొంటున్నాము. ముందుగా ఊహించలేని సంఘటనలు ఆకస్మికంగా సంభవించడం వలన ఆర్థిక నష్టం, ప్రాణ నష్టం కలుగుతున్నాయి. ఊహించని సంఘటనలు మన చేతుల్లో ఉండవు కాబట్టి వాటి కోసం పరస్పర సహాయ సహకారాలు అవసరమవుతాయి. దీనిని అందించడానికి ఏర్పడిన వ్యవస్థనే ‘బీమా’ అంటారు.

భారత దేశంలో బీమా కంపెనీలను నియంత్రించడానికి మొట్ట మొదటగా చేయబడిన చట్టం – Insurance Act 1938. ఈ చట్టం అనేక మార్పులతో ఇప్పటికీ అమలులోనే ఉన్నది.

కేంద్ర ప్రభుత్వం 01-09-1956న అప్పటి ప్రైవేటు బీమా కంపెనీలన్నిటిని జాతీయం చేసి “భారతీయ జీవిత బీమా సంస్థ (LIFE INSURANCE CORPORATION OF INDIA)” ను ఏర్పాటుచేసింది. 2000 సంవత్సరంలో ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్ మెంట్ అథారిటీ (I.R.D.A.) ని ఏర్పాటుచేసి మరల ప్రైవేటు బీమా కంపెనీల స్థాపనకు అనుమతినిచ్చింది.

01. భారతీయ బీమా పరిశ్రమని ఈ క్రింది వాటిలో రేగ్యులేట్ చేయువారు ఎవరు ?
- A) ఇన్సూరెన్స్ అథారిటీ అఫ్ ఇండియా (I.I.I.)
- B) ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్ మెంట్ అథారిటీ (I.R.D.A.)
- C) లైఫ్ ఇన్సురెన్స్ కార్పొరేషన్ అఫ్ ఇండియా (L.I.C.I.)
- D) జనరల్ ఇన్సురెన్స్ కార్పొరేషన్ అఫ్ ఇండియా (G.I.C.I.) B

02. ఈ క్రింది వాటిలో ద్వితీయ ప్రాధాన్యతా (secondary burden) రిస్కు భారం ఏది ?
- A) వ్యాపార ఆటంకానికి ధర
- B) గూడ్స్ (వస్తువులు) దెబ్బతిన్న ధర
- C) భవిష్యత్తులో సంభావ్య నష్టాల్ని తట్టుకోవడం కోసం ఒక సదుపాయంగా నిల్వ నిధిగా పక్కన పెట్టడం.
- D) గుండెపోటు ఫలితంగా ఆసుపత్రికి అయ్యే ఖర్చులు C

03. ఈ క్రింది వాటిలో రిస్క్ బదిలీ పద్ధతి ఏది ?
- A) బ్యాంకు ఫిక్స్ డు డిపాజిట్ (F.D.)
- B) బీమా
- C) ఈక్విటీ షేర్లు
- D) రియల్ ఎస్టేట్ B

04. ఈ క్రింది వాటిలో ఏ సందర్భం బీమా పరిస్థితులకు అనువుగా ఉంటుంది ?
- A) కుటుంబంలో సంపాదించే ఏకైక వ్యక్తి అకాలంగా చనిపోవడం
- B) ఒక వ్యక్తి తన వాలెట్ (పర్సు) ని పోగొట్టుకోవడం
- C) స్టాక్ ధరలు ఆకస్మికంగా పడిపోవడం
- D) ప్రకృతి సహజంగా ఒక ఇల్లు జీర్ణ స్థితిలో ఉండడం వలన ధరను కోల్పోవడం A

05. ఈ క్రింది వాటిలో బీమా సంస్థ నడిపే ఏ బీమా పథకం, ప్రభుత్వం ద్వారా స్పాన్సర్ చేయబడదు ?
- A) స్టేట్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఉద్యోగులు
- B) పంట బీమా పథకం
- C) జన ఆరోగ్య బీమా
- D) ప్రైవన్సీ C

06. పూలింగ్ ద్వారా జరిగే రిస్క్ బదిలీని ఇలా పిలుస్తారు ____________
- A) పొదుపు (సేవింగ్స్)
- B) పెట్టుబడులు
- C) బీమా
- D) రిస్క్ తగ్గింపు (mitigation) C

07. రిస్క్ సంభవించే అవకాశాలని తగ్గించేందుకు తీసుకునే చర్యలను ఇలా పిలుస్తారు ___________
- A) రిస్క్ నిలుపుదల
- B) నష్టం నివారణ (Loss Prevention)
- C) రిస్క్ బదిలీ
- D) రిస్క్ తప్పించుకోవడం B

08. రిస్క్ ను బీమా సంస్థకు బదిలీ చేయడం వలన, అది _______ ని సాధ్యం చేస్తుంది
A) మన ఆస్తుల గురించి నిర్లక్ష్యంగా ఉండడం
B) నష్టం సంభవిస్తే బీమా నుంచి డబ్బు తీసుకోవడం
C) మన ఆస్తులు ఎదుర్కోవలసిన బలమైన రిస్కులను పట్టించుకోకుండా ఉండడం
D) మనసుని ప్రశాంతంగా ఉంచుకుంటూ, వ్యాపారం కోసం మరింత ప్రభావవంతమైన ప్రణాళికలు వేసుకోవచ్చు D

09. ఆధునిక బీమా వ్యాపారం మూలాలు ఇక్కడ కనుగొనబడ్డాయి _________
A) బాట మరి
B) లాయిడ్స్
C) రోడ్స్ (Rhodes)
D) మల్హోత్రా కమిటీ B

10. బీమా పరిభాషలో రిస్క్ రేటేన్షన్ అనునది ఈ క్రింది వాటిలో ఏ పరిస్థితి సూచిస్తుంది
A) నష్టం లేదా దెబ్బతినడానికి అవకాశం లేక పోతే
B) నష్టం కలిగిన సంఘటన అంత విలువైనది కాకపోతే
C) బీమా ద్వారా ఆస్తి కవర్ చేయబడితే
D) ఆ వ్యక్తి రిస్కునీ, దాని ప్రభావల్నీ భరించడానికి నిర్ణయించుకుంటే D

11. ఈ క్రింది వాటిలో ఏ స్టేట్ మెంట్ సత్యం
A) బీమా ఆస్తిని రక్షిస్తుంది
B) బీమా దాని నష్టం నివారిస్తుంది
C) బీమా నష్టం అవకాశాలను తగ్గిస్తుంది
D) ఆస్తి నష్టం జరిగితే బీమా చెల్లిస్తుంది D

12. సగటున ఒక్కొక్క ఇల్లు రూ.20,000, విలువ చేసే 400 ఇళ్ళు ఉండగా, ప్రతీ సంవత్సరం సగటున 4 ఇళ్ళు చొప్పున కాలిపోతూ, రూ.80,000 సామూహిక నష్టం వచ్చేది. ఈ నష్టం చేయడానికి ప్రతీ ఇంటి యజమాని ఎంత వార్షిక సహకారం వేసుకోవాలి ?
A) రూ.100
B) రూ.200
C) రూ. 80
D) రూ.400 B

13. ఈ క్రింది వాటిలో ఏ స్టేట్ మెంట్ ఒప్పు ?
A) 'కొద్ది మంది' నష్టాలను 'అనేక మంది'కి పంచే విధానమే బీమా
B) ఒక వ్యక్తికి వచ్చిన రిస్కుని మరో వ్యక్తికి బదిలీ చేసే పద్ధతి బీమా
C) 'అనేక మంది' నష్టాలను 'కొద్ది మంది'కి పంచే విధానం బీమా
D) కొద్ది మంది లాభాలను అనేక మందికి బదిలీ చేసే విధానం బీమా A

14. రిస్క్ అంగీకరించే ముందు, బీమా కంపెనీలు ఆస్తిపై ఒక సర్వే మరియు తనిఖీ ఏర్పాటు చేస్తుంది ఎందుకు ?
A) రెంటింగ్ కోసం, నష్టాలను అంచనా వేయడానికి
B) బీమా చేసిన వ్యక్తి ఆ ఆస్తిని ఎలా కొనుగోలు చేసాడో కనుగొనేందుకు
C) ఇతర బీమా సంస్థలు కూడా ఆ ఆస్తిని తనఖా చేసారేమో తెలుసుకోవడానికి
D) పొరుగు ఆస్తిని కూడా బీమా చేయవచ్చునేమో తెలుసుకోవడానికి A

15. ఈ క్రింది వాటిలో బీమా ప్రక్రియని చక్కగా వర్ణించగల ప్రత్యామ్నాయమేది ?
A) అనేకమందికి వచ్చే నష్టాలను కొద్ది మందికి పంచడం
B) కొద్ది మందికి వచ్చే నష్టాలను అనేక మందికి పంచడం
C) కొద్ది మందికి వచ్చే నష్టాలను ఒక్కడికే పంచడం
D) సబ్సిడీ ద్వారా వష్టాలను పంచుకోవడం B